జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 1 | మార్చి | 2025 ◆ పేజీలు : 8

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి



2లో ...



# ఇంటర్ పరీక్షలు... పకడ్బందీగా నిర్వహించాలి..

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**ప్రశ్నా పత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి**

**పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు**

**మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే రుసుములో 25% రాయితీ**

**సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి**

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**

*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి:*

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ★ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అదనపు ఎస్పి భీమ్ రావు ల తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్నపత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను

మిగతా 2లో...



## ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలి...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి మసీదు వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ**

**రంజాన్ మాసం ఏర్పాట్ల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

*పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి*

ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్లు డి వేణు, జె.అరుణ శ్రీ లతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని

మిగతా 2లో...

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపిస్తా

**త్వరలో నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



2లో ...

## స్పెషల్ డ్రైవ్ ద్వారా స్కానింగ్ కేంద్రాల తనిఖీ

**... డి.ఎం. అండ్ హెచ్. ఓ. డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ**

**గర్భస్థ లింగ నిరారణ చట్ట వ్యతిరేకం**

*పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి –28:*

జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ క్రింద తనిఖీ చేయనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం–1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ, కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ టీం ద్వారా తనకి చేస్తామని తెలిపారు. స్పెషల్ టీం లో గైనకాలజిస్ట్ ప్రోగ్రాం అధికారి మహిళా తహసిల్దార్



మహిళా పోలీస్ అధికారి సఖి కన్సల్టెంట్ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడు తుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ధరల పట్టిక, సరేనా రికార్డుల నిర్వహణ ఉండాలని, ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య

మిగతా 2లో...

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపిస్తా..

### త్వరలో నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి ):**

హుజరాబాద్ నియోజకవర్గానికి నేను ఒక్కడినే ఎమ్మెల్యేని కాదని, తాను ఎమ్మెల్యేగా గెలిచేందుకు కష్టపడిన ప్రతి కార్యకర్త ఎమ్మెల్యేనేనని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ కెసి క్యాంపు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారిని ఉద్దేశించి మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా పోరాడుతూనే ఉంటానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రతి కార్యకర్త ఎప్పటికప్పుడు నిలదీయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వారిని నిలదీస్తే తనపై కేసులు పెడుతున్నారని, ఎన్ని కేసులు పెట్టిన హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టేదే లేదన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని మరోసారి ప్రజల ముందు ఉంచేందుకు ప్రతి ఒక్కరు చర్చ జరపాలన్నారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కూడా ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే మార్చి 10వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో వివిధ కమిటీలు వేయాలని అన్నారు. ఇకనుంచి రాబోయే ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిచి తీరుతుందని, పోటీ చేసే వారి ముందుండి గెలిపించుకునే బాధ్యత తనదని అన్నారు. నియోజకవర్గంలోని ఏ కార్యకర్త అధైర్యపడవద్దని, ప్రతి కార్యకర్తకు వెన్నుదన్నుగా ఉంటానని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంప్రదిస్తే వారికి న్యాయం జరిగేలా చూసుకుంటానని అన్నారు. కార్యకర్తలతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే తనను ఫోన్లో సంప్రదిస్తే వారి సమస్యను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలందరిని కలుపుకుని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తానని అన్నారు. మండలంలోని కాట్రపల్లి, చిన్నపాపయ్యపల్లి, పెద్దపాపయ్యపల్లి, కందుగుల, ధర్మరాజుపల్లి, కనుకులగిద్ద, జూపాక బొత్తలపల్లి, రాంపూర్, రంగాపూర్, సిర్సపల్లి, వెంకట్రావుపల్లి, పోతిరెడ్డిపేట, సింగాపూర్, మాందాటిపల్లి, తుమ్మనపల్లి, రాజపలల్లి, చెల్పూర్, శాలపల్లి – ఇందిరానగర్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

### ఉద్యోగ విరమణ పొందిన అధికారిని సన్మానించి, జ్ఞాపిక అందచేసిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి 28:**

పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఏ ఎస్ఐని శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్ఐ కుటుంబ సభ్యులను శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు ఉద్యోగ విరమణ పొందిన వి. వెంకటేశ్వర్లు ఏ ఎస్ఐ 1678, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రామగుండం. 1989 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి ఏఎస్ఐ గా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో 35 సంవత్సరాల, 07 నెలల, 12 రోజులు విధులు విజయవంతంగా నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు సేవా చేయడానికి పోలీస్ విధులను సక్రమంగా నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. ఉద్యోగ విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ సంధ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేశం, సంపత్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..



(మొదటి పేజీ తరువాయి... )

ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సండే పంపులోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగునీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ – 2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధికరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లేఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ, మార్చి 5,2025 నుంచి మార్చి 25, 2025 వరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఇంటర్ పరీక్షలు ఉ. 9.00 నుండి మ.12.00 వరకు పరీక్షలు జరుగుతాయని, ఇంటర్ మొదటి సంవత్సరం లో 7073 మంది, రెండవ సంవత్సరంలో 7377 మొత్తం 14450 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఇందుకు గాను 28 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 27369 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అందులో 1714 దరఖాస్తులు ప్రాసెస్ చేయబడి నవని ఇంకను 22519 దరఖాస్తులు పెండింగ్లో గలవని తెలిపినారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి నారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఆర్డీవోలు జివాకర్ రెడ్డి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )

ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు. షాపులను 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మసీదు దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని కలెక్టర్ కోరారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మసీదుల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి మసీదు పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మసీదు సమీపంలో ఎక్కడైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, డి సి ఎస్ ఓ రాజేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, ఏసీపి కృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ ద్వారా స్కానింగ్ కేంద్రాల తనిఖీ

(మొదటి పేజీ తరువాయి... )

ఆరోగ్యశాఖ అధికారికి పంపాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరించే నేరమని, ఇచ్చట పుట్టబోయే బిడ్డ ఆడ మగ అని చెప్పకూడదు అని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం .హెచ్.ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఐ.ఆర్.సి.ఎస్. జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లాస్ మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి.వాణిశ్రీ, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన



**చొప్పదండి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి ):**

చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కరీంనగర్ జిల్లా అగ్నిమాపక అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం అగ్నిప్రమాదాలు జరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవల్సిన చర్యల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదం జరిగితే దానిని ప్రాథమిక దశలో గుర్తించి వెంటనే అగ్నిమాపక పరికరాలు ఉపయోగించి వెంటనే అగ్ని ప్రమాద నివారణ ఎలా చేయాలో ఆరోగ్య కేంద్ర సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది శేషి కుమార్, సతీష్, నరేందర్ సాగర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్యాలయానికి కంప్యూటర్ అందజేత



**చొప్పదండి, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ):**

చొప్పదండి సింగిల్ విండో తరఫున సంఘ అధ్యక్షులు మల్లారెడ్డి మండల వ్యవసాయ కార్యాలయానికి శుక్రవారం నూతన కంప్యూటర్ అందజేశారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కంప్యూటర్ అందజేసినట్లు తెలిపారు. రైతు భరోసా, రైతు బీమా, పంటల సాగు వివరాలు, ఇతర ప్రభుత్వ పథకాలు ఆన్లైన్ లో నమోదు చేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, సంఘ డైరెక్టర్లు నర్సయ్య, మల్లారెడ్డి, రాజి రెడ్డి , నాంపల్లి మల్లయ్య , బండారి కొమురయ్య, దుర్గం పద్మ, మాజీ అధ్యక్షులు మల్లయ్య, కేడీసీసీ మేనేజర్ మనోజ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ , కార్యదర్శి తిరుపతిరెడ్డి, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు..



**ముత్తారం ఫిబ్రవరి ,28 (ప్రజా జ్యోతి )**

మండలంలోని కస్తూర్బా మరియు కేజీబీవీ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులతో వైజ్ఞానిక పోటీలు వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు ప్రముఖ శాస్త్రవేత్తల ఆవిష్కరణలపై సైన్స్ లాబరేటరీ, మెటీరియల్ ఉపకరణాల మెటీరియల్ పై విద్యార్థులకు ప్రాజెక్టుల తో అవగాహన చేశారు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జి మేడం పొన్నం సునీత, సైన్సు ఉపాధ్యాయులు, తోట రాధిక వంగల విజయలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# జగిత్యాల వాసీ కి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్

## –భూకంపాల ప్రారంభ సంకేతాలను గుర్తించడంలో పరిశోధన



**జగిత్యాల టౌన్,ఫిబ్రవరి28,(ప్రజాజ్యోతి)**

జగిత్యాలకు పట్టణానికి చెందిన అనుమల్ల సత్యనారాయణ మల్లీశ్వరి ల దంపతుల చిన్న కుమారుడు అనుమల్ల శ్రీధర్ వీరి తల్లిదండ్రులు రోజువారీ సంపాదన తోనే పిల్లని చదివించారు తన విద్యాభ్యాసం జగిత్యాల పట్టణంలోని విశాలభారతి స్కూల్లో శిశు నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించారు ఈ డాక్టరేను అందుకున్న శుభసందర్భాగ తన చిన్ననాటి మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు ఈ డాక్టరేట్ వచ్చిన సందర్భంలో తల్లిదండ్రులు సంతోషం లో మునిగితేలారు ఈ అనుమల్ల శ్రీధర్ కు జియోఫిజిక్స్ లో అత్యుత్తమ పరిశోధనలు చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రదానం చేసింది ప్రొఫెసర్ రామ్ రాజ్ మాథుర్ మార్గదర్శకత్వంలో, శ్రీధర్ పరిశోధన. దక్షిణ అండమాన్, పోర్ట్ బ్లెయిర్ లో "రిమోట్ సెన్సింగ్ మరియు జియోఫిజికల్ టెక్నిక్స్ ఫర్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ షాలో యాక్టివ్ ఫాల్ట్ సిగ్నేచర్స్"పై దృష్టి సారించింది.అతని అధ్యయనం భూకంపాల యొక్క ప్రారంభ సంకేతాలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది,ముఖ్యంగా వినాశకరమైన పోర్ట్ బ్లెయిర్ భూకంపం తరువాత.శ్రీధర్ యొక్క అద్భుతమైన పరిశోధన సర్వేయింగ్ కోసం అయస్కాంత మరియు విద్యుదయస్కాంత పరికరాలను ఉపయోగించింది ఇది ఈ రంగంలో మొట్ట మొదటిది. ఇతని పరిశోధనలు భవిష్యత్తులో భూకంప గుర్తింపు మరియు విపత్తు నిర్వహణకు గణనీయమైన ప్రభావాలను కలిగి ఉన్నాయి అని ముఖ్యంగా శ్రీధర్ తన పరిశోధన ప్రభుత్వానికి మరియు విపత్తు నిర్వహణ కమిటీలకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని భూకంపాల కోసం బాగా సిద్ధం చేయడానికి మరియు ప్రతిస్పందించడానికి వీలు కల్పిస్తుందని ఉద్ఘాటించారు. అతని పని ఊహించని సహజ దృగ్విషయాలపై కూడా వెలుగుని స్తుంది.తనవిద్యా ప్రయాణంలో అనుమల్ల శ్రీధర్ 8 జాతీయ మరియు అంతర్జాతీయ జర్నల్ లను అందించారు మరియు 5 సెమినా ర్ లలో పాల్గొన్నాడు జియోఫిజిక్స్ లో తన నైపుణ్యాన్ని పదిలపరుచుకున్నారు.ఈ విజయం జగిత్యాలకు గర్వకారణం ఈ ప్రాంతంలోని ఔత్సాహిక పరిశోధకులకు స్ఫూర్తినిస్తుంది అని విద్యావేత్తలు అన్నారు.

# రంజాన్ పండుగకు కు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా అదన కలెక్టర్ బిఎస్ లత

**జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి:**

ముస్లింల పర్వదినం రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసంకు సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయుటకై కొ–ఆర్డినషన్ శాంతి కమిటీ సమావేశంకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి జిల్లా అధనపు కలెక్టర్ బి.ఎస్.లత అధ్యక్షత వ్యహిస్తూ సంబంధిత జిల్లా అధికారులకు తగు చర్యల నిమిత్తం ఆదేశాలుయి జారీచేయడం జరిగింది.ఇందులో బాగంగా పారిశుధ్యం,మంచినీటి సరఫరా,నిరంతర విద్యుత్ సరఫరా,లా & ఆర్డర్,శాంతి భద్రతలు మరియు ట్రాఫిక్ నిబంధనలు ఈధ్గల ధగ్గర తగు ఏర్పాట్లు మరియు ముస్లిం మైనారిటీ పెద్దలు సూచించిన అభ్యర్ధనలను తగు చర్యలు తీసుకొనుట కొరకు సంబందిత జిల్లా అదికారులను ఆదేశించినారు మరియు జిల్లాలో అత్యవసర సేవల కొరకు టోల్ ఫ్రీ నెం.9666234383 ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆర్.ఎస్.చిత్రు, జెడ్.పి – సి ఈ ఓ గౌతమ్ రెడ్డి, అధనపు ఎస్.పి. భీమ్ రావు, ఆర్ డి ఓ లు, డి ఎస్ పి లు, మున్సిపల్ కమిషనర్లు మరియు సంబందిత జిల్లా అధికారులు ఇట్టి సమావేశంలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





**జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లాలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.1928వ సంవత్సరంలో సర్ సి వి రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్టును స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా 1987 నుండి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు 2025 సంవత్సరానికి వికసిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్ లో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం అనే అంశంగా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసే ఉద్దేశంతో ఈ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నాం.జిల్లా విద్యాశాఖాధికారి కె రాము ఆదేశానుసారం మన జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేలా చేశారు.జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని వివిధ పాఠశాలలు జగిత్యాల,మోతే, బీర్పూర్,ఎదులింగంపేట,మైథాపూర్,తీర్మలాపూర్, రాంసాగర్, మెట్లచిట్టాపూర్,బుగ్గారం,భూషనరావుపేట్,వర్శకొండ,వెంకట్రావుపేట నర్శింలపల్లి,మెట్ పల్లి,ఇటిక్యాల,రేగుంట,కోరుట్ల కండ్లపల్లి,ధర్మపురి ,పైడిపల్లి ,దొంతాపూర్,జగదేవ్ పేట,వెల్గటూర్ పాఠశాలల్లో వ్యాసరచన, సైన్స్ క్విజ్,చిత్రలేఖనం, సైన్స్ పుస్తక ప్రదర్శన,సైన్స్ పరికరాల ప్రదర్శన, సైన్స్ ప్రయోగాలు, ప్రాజెక్టుల ప్రదర్శన, శాస్త్రవేత్తల పై ఉపన్యాసాలు ,విజ్ఞాన మేళ వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

# సైనిక్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

**చొప్పదండి,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.డైరెక్టర్ కేసి రావు మాట్లాడుతూ "రామన్ ఎఫెక్ట్"ను కనిపెట్టిన సివి రామన్ ఫిబ్రవరి 28న తన పరిశోధన ఫలితాన్ని ధ్రువీకరించుకున్నారని తెలిపారు. అందుకే ఈరోజును జాతీయ విజ్ఞాన దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఫిబ్రవరి నెల మొత్తం రోజు ఒక శాస్త్రవేత్త గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కెసి రావు, ప్రిన్సిపల్ కాళహస్తి, శ్రీనివాస్, ప్రమోద్ రాజు, గౌతమి కుమారి, మహేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**కోరుట్ల ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేస్తున్నందుకు రైతులు చాలా ఆనందంగా ఉన్నారని పైడిమడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరిపెల్లి జనార్ధన్ అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ కోరుట్ల మండలంలోని పైడిమడుగు సహకార సంఘం ద్వారా గతంలో 501 టన్నుల యూరియా సరఫరా జరిగేదని ఇప్పుడు 11 నెలల కాలానికి గాను 450 టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇంకా రానున్న రోజుల్లో కూడా యూరియా సరఫరా జరుగుతుందని అన్నారు. కొందరు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, కానీ నిన్న విమర్శించిన రైతులే ఒక్కొక్కరు మూడెకరాల రైతు 39 బస్తాల ఏరియా తీసుకెళ్లారని అన్నారు. నాలుగు ఎకరాల రైతు 29 బస్తాల తీసుకెళ్లారని ఒక ఎకరానికి మొక్కజొన్నకు మూడు బస్తాల వాడాలని, వరికి రెండు బస్తాలు యూరియా మాత్రమే రైతులు వినియోగిస్తారని తెలిపారు. ఎక్కువ మొత్తంలో యూరియా తీసుకొని మళ్ళీ ప్రభుత్వాన్ని విమర్శించడం ఇకనైనా ప్రతిపక్షాలు మానుకోవాలని మరిపెల్లి జనార్ధన్ సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు అసిరెడ్డి రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్, ఎదండి మోహన్ రెడ్డి, నరాల రాజశేఖర్, చిలువేరి సతీష్ తదితరులు ఉన్నారు.

# 'గౌతమ్' ఉన్నత పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర వేడుకలు





**కోరుట్ల ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని స్థానిక గౌతమ్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా విజ్ఞాన శాస్త్ర వేడుకలు (సైన్స్ ఫేర్) నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఎం.ఏ గఫార్ మాట్లాడుతూ ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో సర్ సి.వి. రామన్ అగ్రగణ్యుడని అన్నారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్ళడమేంటి ..? విదేశీయులే పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి సర్ సి.వి.రామన్ అని పిల్లలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రైమరి, ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు చేసిన విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్ట్స్ ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ యం.ఎ కిజర్, కరస్పాండెంట్ యం.ఎ గఫార్, జాయింట్ సెక్రటరీ యం.ఎ అఫ్రోజ్, పాఠశాల ప్రిన్సిపాల్స్ గోపి మారసి, క్రిస్టినా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైజింగ్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**కోరుట్ల ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి ప్రతినిధి**



సివి రామన్ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని రైజింగ్ హైస్కూల్ లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ మోడల్స్ ను ప్రదర్శించి, వాటి గురించి తెలియజేశారు. సైన్స్ కు సంబందించిన వివిధ ప్రయోగాలను వివరించి తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ కుడేల రాజేంద్రప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లడుతూ భవిష్యత్ లో విద్యార్దులు సివి రామన్ అంతటి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుడేల లిఖిత, డైరెక్టర్లు షాహనాజ్ బేగం, చిప్ప మోహన్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేరళ హై స్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్



*కోరుట్ల ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి ప్రతినిధి*

సివి రామన్ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని స్థానిక కేరళ హై స్కూల్ లో శుక్రవారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వెటర్నరీ కళాశాల డీన్ శ్రీనివాస్ హజరై విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు హైడ్రో ఎలక్ట్రిక్ పవర్, డి.న్.ఏ మాడల్, ఆర్గనిక్ ఆయిడ్ కేమికల్ ఫామింగ్, హైడ్రోలాక్, బిడ్జ్, హైడ్రోలాజిక్ లిఫ్ట్, ఆర్థికర్బలర్ ఫామిస్, ఎఫేక్ట్ ఆఫ్ ఫల్ట్స్ ఇయిడ్ ఎర్త్ ఖ్యాప్, భూ కంపం, మైక్రోస్కోఫ్, చర వాణి రెడివోషన్ ఆయిడ్, పట్టణంకు పల్లెకి మధ్య తేడాలు, తదితర వాటిని పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు మంచి ఆలోచనతో అన్ని రంగాలల్లో ముందు ఉండాలని వారు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎం.ఏ. బారి, ప్రిన్సిపాల్ సెలిన్ బారి, ఛైర్మన్ హదీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసలతో సమానం

### –ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రాంనరసింహా రెడ్డి



*ధర్మపురి (ఫిబ్రవరి 28) ప్రజా జ్యోతి:*

ధర్మపురి పట్టణంలోని జామ మసీద్ లో ధర్మపురి సిఐ రాంనరసింహారెడ్డి సూచన మేరకు జామ మసీదులో ఆరు కెమెరాలను మసీద్ కమిటీ వారు ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం రోజు సీఐ అట్టి కెమెరాలను ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా సీఐ రాంనర్సింహారెడ్డి మాట్లాడుతూ సీసీకెమెరాలు సమాజంలో నేరాలను అదుపు చేయడానికి, చేదించటానికి ఉపయోగపడతాయని, ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీస్ లతో సమానమని చెప్పారు. ప్రతి దేవాలయం, మసీద్, చర్చ్ లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వహకులను ఈ సందర్భంగా సీఐ కోరడం జరిగింది. సీసీకెమెరాలు ఏర్పాటు చేసిన అజ్మత్ అలీ నీ సిఐ అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైపులు వేశారు నీటిని మరిచారు

*జగిత్యాల్ టౌన్, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి)*

జగిత్యాల పట్టణం తులసి నగర్ 25వ వార్డులో మిషన్ భగీరథ నల్ల కలెక్షన్లు ఇచ్చి చాలా రోజులవుతుంది కానీ వాటర్ సరిగా రావడం లేదు అని తాజా మాజీ కౌన్సిలర్ ఆరుముళ్ళ నరసమ్మ తనయుడు ఆరుముళ్ళ పవన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం ఇవ్వడంతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవతో 25 వార్డులో మిషన్ భగీరథ వాటర్ పైపులను చెకింగ్ చేయడం అలాగే ట్రయల్ రన్ చేయడం కూడా జరిగింది. మరికొద్ది రోజుల్లో మిషన్ భగీరథ నీరు అందరికి అందుబాటులోకి వస్తాయని మునిసిపల్ సిబ్బంది చెప్పడం జరిగింది.




# ఆర్థిక క్రమశిక్షణతో కూడిన పొదుపే భవిష్యత్తుకు భరోసా"

### – అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత

*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి:*





డబ్బు పొదుపులో మహిళల పాత్ర కీలకమని అదన పోలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా "ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు" నిర్వహిస్తున్న తరుణంలో శుక్రవారం జిల్లా లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ తమ ఆదాయ వ్యయాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎదుటి వారిని చూసి ఆడంబరాలకు పోయి తమ ఆర్థిక స్థోమతకు, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తున్నారని తద్వారా వాటి కోసం అప్పులు చేస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోయి సతమతమవుతున్నారని కొన్ని కొన్ని సందర్భాల్లో ఆర్థిక సమస్యలు ఆత్మహత్యలకు కూడా 5దారి తీస్తున్నాయని ఆమె చెప్పారు. కాబట్టి ప్రతి వ్యక్తి తమ కుటుంబ బడ్జెట్ రూపకల్పన చేసుకోవాలన్నారు. తద్వారా తాము చేసే ఖర్చులు తగ్గించి పొదుపు చేయడానికి దోహదపడుతుందని ఆమె సూచించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సంపాదన ముఖ్యమే కానీ ఎంత సంపాదిస్తున్నమన్నది ముఖ్యం కాదని ఎలా ఖర్చు చేస్తున్నామన్నదే ప్రధానం అని.. దాని పైనే మన వ్యక్తిగత ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు పొదుపు చేయడానికి బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రభుత్వ రంగ సంస్థలను మాత్రమే ఎంచుకోవాలని అప్పుడే మీ పొదుపు డబ్బులకు సరైన భద్రత, భరోసా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి సత్యమ్మ, బిసి సంక్షేమ అధికారిణి సునీత, జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు

# అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్ట్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి)*



భారతదేశంలో సైన్స్ శాస్త్రానికి సి.వి రామన్ చేసిన సేవలు చాలా చారిత్రాత్మకకమైనవి మన దేశానికి అన్ని రంగాలలో గుర్తింపు తెచ్చే విధంగా కృషిచేసి ఎనలేని కీర్తిని భారతదేశానికి అందించారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ జెన్ నెక్స్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడులకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సి.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. సి.వి రామన్ భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అని, వారి చిన్ననాటి నుండి సైన్స్ శాస్త్రంలో నిర్విరామంగా కృషిచేశారని, సైన్స్లో అనేక విషయాలను కనుగొన్నారని గుర్తుచేశారు. సైన్స్ శాస్త్రంలో మక్కువ పెంచుకొని అనేక అద్భుతాలను సృష్టించి ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రత్యేక గుర్తింపు పొందాలని గుర్తుచేస్తూ వారిని అనుసరించి విద్యార్థులందరు ప్రత్యేకమైన ప్రణాళిక రూపొందించుకొని సైన్స్ లో పట్టుసాధించి నూతన ఆవిష్కరణకు సిద్ధం కావాలని సూచించారు. ఆయనాను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి సైన్స్ లో నిష్ణాతులై అందులో కొత్త విషయాలు కనుగొని ప్రపంచ అభివృద్ధికి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. సి.వి రామన్ రూపొందించినటువంటి రామన్ ఎఫెక్ట్ గుర్తింపబడినటువంటి రోజున మన భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సైన్స్ దినోత్సవాన్ని చాలా వేడుకగా అట్టహాసంగా వివిధ రకాల కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తారని చెప్పారు. సర్ సి.వి రామన్ ప్రత్యేకమైనటువంటి పథకాల రూపొందించడమే కాకుండా వాటిని అమలు పరిచే విధానాలను చాలా చక్కగా తెలియపరుస్తూ విద్యార్థులందరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మరియు కొత్త విషయాలు తెలుసుకొని సమాజాభివృద్ధికి బాసరగా నిలవాలని వారు గుర్తు చేశారు. పలు నమూనాలు చాలా ఆలోచింప చేయడమే కాకుండా జ్ఞానాన్ని పెంపొందించాలని చెప్పారు. ప్రత్యేకంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, ఆటోమేటిక్ వాటర్ ప్లాంట్స్ సాగు విధానాలు సోలార్ సిస్టం మైక్రోస్కోప్ రక్తనమూనా పరిశీలన హైగ్రాలిక్ లిఫ్ట్ తదితర అద్భుత ఆవిష్కరణ ప్రదర్శించి విద్యార్థులు వారి యొక్క మేథోసంపత్తిని చాటారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 200 పైగా నమూనాలను ప్రదర్శించి విద్యార్థులు వారి యొక్క ఆసక్తిని కనబరుస్తూ సర్ సి.వి రామన్ కు గొప్ప నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు వేడుకలలో భాగంగా సైన్స్ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గీర్వాణి విద్యాలయంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



*చొప్పదండి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):*

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ సివి రామన్ ప్రముఖ భౌతిక శాస్త్ర పరిశోధకుడని, అతని పూర్తి పేరు చంద్రశేఖర్ వెంకట్రామన్ అని వివరించారు. భౌతిక శాస్త్రంలో "రామన్ ఎఫెక్ట్" ను కనుగొనడంతో ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన, అనూష, వనజ, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందిన పోలీసులకు సన్మానం




*కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:*

కమీషనరేట్ వ్యాప్తంగా పదవి విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులకు శుక్రవారం కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి హాజరై కమ్యూనికేషన్ విభాగంలో పనిచేస్తున్న ఎస్సై జి నరసింహారావు, సీసీఆర్బిలో విధులు నిర్వహిస్తున్న యం.డి. మన్సూర్, రూరల్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న కె అంజయ్యలను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు, ఈ సందర్భంగా సీపి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయమని అన్నారు, పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి వారి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ. లక్ష్మీనారాయణ, సీసీఆర్బి ఏసీపీ విజయ్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో సివి రామన్ కు ఘన నివాళి






**చొప్పదండి,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** జాతీయ సైన్స్ దినోత్సవమును పురస్కరించుకొని శుక్రవారం చొప్పదండి మండలం ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో సి.వి.రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు దీక్షితులశ్రీనివాస్మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం అనేది రామన్ ఎఫెక్ట్ కనుగొన్న దినాన్ని పురస్కరించుకొని జరుపుకొనడం జరుగుతున్నదని తెలిపారు. సైన్స్ వలన మూడ ఆచారాలు, మూఢనమ్మకాలు తొలగిపోతాయని ,ప్రతి ఆచారం వెనుక సైన్స్ ఉంటుందని అన్నారు. సైన్స్ వలన ఎన్నో లాభాలు ఉన్నాయని, చక్రము ను కనుగొనడం, అగ్ని సృష్టించడం, పంటలు పండించడం లాంటి ఎన్నో లాభాలు సైన్స్ విజ్ఞానం వల్లనే జరిగాయని చెప్పారు. సైన్స్ ప్రాముఖ్యతను పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు బలుమూరు హరిత, వెంకటేశ్వరరావుశ్రీకాంత్,ఉమాదేవి విద్యార్థులకు తమ ప్రయోగాల ద్వారా వివరించారు. విద్యార్థులు 50 మందికి పైగా సైన్స్ ఎగ్జిబిట్స్ చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందరికీ చూపించారు.విద్యార్థులకు సైన్స్ క్విజ్ , వకృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన మోడల్స్ లలో ఎల్పీజీ గ్యాస్ డిటెక్టర్, మాడ్రన్ అగ్రికల్చర్ మెథడ్స్, డిటెక్టర్ అలారం, ఎలక్ట్రిసిటీజనరేట్ బైవేస్ట్మెటీరియల్, బయోగ్యాస్ ప్రొడక్షన్ మోడల్స్ ఎక్కువగా ఆకర్షించాయి.

### వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఆర్నకొండజెడ్పిహెచ్ఎస్లోడబ్ల్యూడి డబ్ల్యూ ఎస్, ఎన్జీవో ఆర్థిక సాయంతో రెండు లక్షల విలువైన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. 136 మంది విద్యార్థులకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించినందుకు సంస్థ ప్రధాన కార్యదర్శి ఏ. జమునకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్కృతజ్ఞతలు తెలిపారు.

## సెయింట్ జార్జ్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 28,ప్రజాజ్యోతి:** కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల,రేకుర్తి,తీగలగుట్టపల్లి విద్యానగర్ లలోని నీనోస్ బ్లాక్ లలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ దినోత్సవం సందర్భంగా 6 నుండి 8వ తరగతి విద్యార్థులకు సి.వి.రామన్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు,విద్యార్థులు చేసిన నీటి అవసరం అనే అంశంపై అద్భుతమైన నృత్యం,మ్యాజిక్ సైన్స్, రోల్ ప్లే సైన్స్ గేయం నిత్యజీవితంలో సైన్స్ ప్రాముఖ్యత వంటి నాటకాల ప్రదర్శన ఇచ్చి అందరిని ఆకట్టుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## విజన్ హై స్కూల్ లో సైన్స్ డే వేడుకలు



**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:** రేకుర్తిలోని విజన్ హైస్కూల్ లో శుక్రవారం సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ సివి రామన్ జన్మదినం పురస్కరించుకొని సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు వివిధ సైన్స్ కు సంబంధించిన ప్రాజెక్టు వర్క్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం మల్లయ్య ,వెంకట్ ,ప్రిన్సిపల్ రాజిరెడ్డి,సైన్స్ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు,

## యంసిపిఐ(యు) ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా,వినతి పత్రం...



**జమ్మికుంట,ఫిబ్రవరి28, (ప్రజాజ్యోతి ):** యం సిసిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం జమ్మికుంట తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ (యు) ఆధ్వర్యంలో ధర్నా చేసి తాసిల్దార్ రమేష్ బాబు కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ (యు) నాయకులు మాట్లాడుతూ గత 10సంవత్సరాలు తెలంగాణ ప్రజలను నిర్బంధ విధానాలతో స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించి ప్రశ్నించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే స్వేచ్ఛ వాతావరణం లేకుండా చేసిన బిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఓడించి ఎన్నో ఆశలతో ఆకాంక్షలతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తెచ్చారు. అందుకోసం ప్రజలు చేసిన త్యాగం వెలకట్టలేనిది. ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ రాష్ట్ర ఖజనాను దివాలా తీయించి మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మీరు అనేక సభల్లో చెబుతూనే దివాలా తీసిన రాష్ట్ర బడ్జెట్ను దృష్టిలో పెట్టుకోకుండా ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి ఆరు గ్యారంటీలతో పాటు నాలుగు వందల ఇరవై హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి బిఆర్ఎస్ అప్పులపై చేస్తున్న ప్రచారంకన్నా చేసిన ఎన్నికల 6 గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టడంలో వైఫల్యం చెందారని తెలిపారు.ఈ అవకాశం కోసం కాచుకొని ఉన్న ఫాసిస్టు బిజెపి నియంతృత్వ అవినీతి బిఆర్ఎస్ తిరిగి ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న ప్రచారానికి మీ పాలన వైఫల్యమే కారణం అవుతున్నది.ఈ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని ఎంసిపిఐ(యు) పార్టీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి. వీటి అమలుకు కావలసిన నిధులను ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలని,హామీల అమలుకు కావలసిన నిధుల సేకరణకు 100కోట్ల ఆస్తి పైబడి ఉన్న వారందరికీ ప్రజా సంక్షేమ ట్యాక్స్ ని అమలు చేయాలని,బడ్జెట్లో విద్యా వైద్య, మహిళా, యువజన సంక్షేమ రంగాలకు 40 శాతం నిధులు కేటాయించాలని అన్నారు.. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రాష్ట్రవ్యాప్తంగా ఒత్తిడి పెంచే విధంగా ప్రభుత్వం కార్యాచరణను ప్రకటించి ఢిల్లీకి అఖిలపక్ష పార్టీల బృందాన్నితీసుకపోవాలి.ఈ డిమాండ్ల సాధనకోసం రాష్ట్రప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే జరిగే ప్రజా ఆందోళనకు మీరే బాధ్యులు అవుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సరోజ,పిట్టల సుజాత,పట్టు తిరుపతి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు ఐక్యతే శ్రీరామరక్ష...

★ కళాకారుల వేదిక మండల అధ్యక్షుడిగా మల్లికార్జున్ రెడ్డి ఎన్నిక...

★ ప్రధాన కార్యదర్శిగా గట్టు మొగిలి..

★ ఉపాధ్యక్షులుగా చందబోయిన సంపత్,చేరుకు సంజీవ్..



**చిగురుమామిడి ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి )** కళాకారులకు ఐక్యతే శ్రీరామరక్ష అని,ఐక్యతగా ఉంటూ హక్కులు సాధించుకోవాలని తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బోల్ల కొంరెల్లి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో కళాకారుల వేదిక సమావేశాన్ని శుక్రవారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర కీలకమని,గత ప్రభుత్వం కళాకారులను విస్మరించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వమైన తమను గుర్తించి పేద కళాకారులకు ఇళ్లస్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన కళాకారులకు పింఛన్ మంజూరు చేయాలని కోరారు.కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.అనంతరం నూతన మండల కమిటీని అందరి సమక్షంలో ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా గాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన అన్నాడి మల్లికార్జున్ రెడ్డిని,గౌరవ అధ్యక్షులుగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పెనుకుల తిరుపతిని,ఉపాధ్యక్షులుగా లంబాడిపల్లె గ్రామానికి చెందిన చందబోయిన బోయిన సంపత్ యదవ్ ను,చిగురుమామిడికి చెందిన చెరుకు సంజీవ్ ను,ప్రధాన కార్యదర్శిగా ఇందుర్తి గ్రామానికి చెందిన గట్టు మొగిలిని,సహాయ కార్యదర్శులుగా అందె హన్మయ్య,పులి కిషన్,ఎండ్ర అంజయ్య, డైరెక్టర్లుగా విశ్వనాథుని సత్యనారాయణ,మంద చంద్రయ్య,అందే హన్మయయ్య, అందే రవి,బండారి సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు బోల్ల కొంరెల్లి,వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సంపత్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు,కోశాధికారి అందే స్వామిలు తెలిపారు.నూతన మండల కమిటీని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న సంఘం సభ్యులందరికీ నూతన కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి అందే స్వామి,పడాల సత్యనారాయణ, కల్వల చంద్రారెడ్డి,కన్నం భూమయ్య, పెద్ద ఎత్తున కళాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**పెద్దపల్లి ప్రతినిధి,, (ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి 28;** జాతీయ సైన్స్దినోత్సవ వేడుకలు స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని దుర్గయ్య పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యా ర్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారుచేసిన ప్రాజెక్ట్లు ప్రదర్శించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక మాట్లాడుతూ.. సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్ ' ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు. ఆయన పరిశోధనకు 1930లో నోబెల్ బహుమతి కూడా వచ్చిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు కూడా అంతటి ప్రతిభా పాటవాలతో విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశా రు. విద్యార్థులకు తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతకుముందు ఉపాధ్యాయురాలు ప్రమీల ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల బెడద పరిష్కారానికి గులేరు ను తయారుచేసి విద్యార్థులకు ప్రదర్శించి చూపించారు. గులేరు సహాయంతో కోతుల బెడద తొలగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానికులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన కుటుంబాలకు కోటి రూపాయలు ప్రకటించాలి

### మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ



**జమ్మికుంట, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమరుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలి. వారిలో ఒక కుటుంబానికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించి మాదిగలపై ప్రేమను చాటుకోవాలని మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ మరియు రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ అన్నారు.. నాగార్జునసాగర్ హరిత విజయ విహార్ హోటల్లో నిర్వహించిన దండోరా రాష్ట్ర మహాసభల లో భాగంగా నిర్వహించిన 2వ రోజు మహాసభలో మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ మరియు రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కూడా మాదిగలకు రాజకీయపరమైన న్యాయం జరగలేదు . ప్రస్తుత ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్న మంత్రివర్గంలో మాదిగలకు స్థానం లేకపోవడం బాధాకరమైన విషయం. ఏ పార్టీ అధికారంలో ఉన్నా కూడా మాదిగలకు పూర్తిస్థాయిలో దక్కాల్సిన రాజకీయ స్థానం, మరియు రిజర్వేషన్ శాతాలు దక్కలేదు. జనాభా దామాషా ప్రకారం కానీ ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ టికెట్ల లో కానీ కాంగ్రెస్ పార్టీ మాదిగలకు అన్యాయం చేసిందని స్పష్టంగా కనిపిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల అభివృద్ధిపై చిత్తశుద్ధి చాటుకోవాలనుకుంటే మాదిగలకు మంత్రివర్గ విస్తరణలో రెండు స్థానాలు కేటాయించాలి అవసరమైతే విద్యాశాఖ మంత్రి పదవిని, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పదవిని మాదిగలకు కేటాయించాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకొని మాదిగల అభివృద్ధికి దోహదం చేయలేదు అందుకే గత ప్రభుత్వాన్ని మాదిగలు రాజకీయంగా బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి వెన్నుముకగా నిలబడ్డారు. ఇది దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఐదు ఎకరాలలో నిర్మించాలి .మాదిగలకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా అత్యధిక నిధులు కేటాయించాలి . అదేవిధంగా మాదిగ విద్యార్థుల కోసం విదేశీ విద్య ద్వారా అధిక నిధులు ఇవ్వాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సిమాదిగా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల శ్యామ్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి సగ్గి సామ్రాట్ ప్రకాష్ మాదిగ, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రేణికుంట్ల కుమార్ మాదిగ, దొడ్డే రాజేంద్రప్రసాద్ మాదిగ, వర్కిళ్ల రాజయ్య మాదిగ రాజ్ కుమార్ మాదిగ, శివాజీ మాదిగ, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శిగా అనుమాళ్ళ వేణుమాధవ్

**చొప్పదండి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి ):**



తెలంగాణ బిసి అసంఘటిత కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన అనుమాండ్ల వేణుమాధవ్ ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు బాలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ వివిధ ప్రైవేట్ కంపెనీల్లో ,వ్యాపార సముదాయాల్లో పని చేసే కార్మికులకు కావలసిన మౌలిక వసతులు అందేలా కృషి చేయాలనీ సూచించారు. కాగా తన నియకమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వేణుమాధవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి...

### ప్రశ్నా పత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి

### పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు

### మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే రుసుములో 25% రాయితీ

### సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి

### ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి)**

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ. మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాల,ని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ సమీక్షిస్తూ సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ. ఎల్.ఆర్.ఎస్ – 2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధికరణ చేసుకోవచ్చని తెలిపారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, మార్చి 5,2025 నుంచి మార్చి 25, 2025 వరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఇంటర్ పరీక్షలు ఉ. 9.00 నుండి మ. 12.00 వరకు పరీక్షలు జరుగుతాయని, ఇంటర్ మొదటి సంవత్సరం లో 17799 మంది, రెండవ సంవత్సరం లో 17763 మొత్తం 35562 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇందుకు గాను 37 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్స్, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ ఎగ్జామ్ కమిటీ మెంబర్లు ఆంజనేయరావు, సత్యవర్ధన్ రావు, శర్మ, మధు మోహన్ రావ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి




**చొప్పదండి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి ):**

జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాల్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ సర్ సి. వి. రామన్ ఫిబ్రవరి 28, 1928న "రామన్ ఎఫెక్ట్" ను ప్రకటించడం జరిగిందని తెలిపారు. అందుకు గాను 1930 లో రామన్ కు ప్రతిష్టాత్మకమైన నోబుల్ బహుమతి లభించిందని తెలిపారు. "రామన్ ఎఫెక్ట్" కనుగొన్న ఫిబ్రవరి 28వ తేదీని భారత ప్రభుత్వం జాతీయ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం సైన్స్ డే ను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు సర్ సివి రామన్ స్ఫూర్తితో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఏ శాస్త్రవేత్త ఏ విషయాన్నీ కనిపెట్టాడో తెలుసుకోవాలని ,తద్వారా సమాజం అభివృద్ధి చెందిన విధానాన్ని అధ్యయనం చేయాలని చెప్పారు. మన దైనందిన జీవితంలో వాడుతున్న ప్రతి వస్తువు సైన్స్ ద్వారా మాత్రమే కనుగొనబడిందని తెలిపారు. ఇవాళ అనేక వ్యాధులకు పరిష్కారాన్ని కూడా సైన్స్ మాత్రమే చూపిందని తెలియజేశారు. విద్యార్థులు మూఢవిశ్వాసాలకు, అంధవిశ్వాసాలకు దూరంగా ఉండాలని అన్నారు. మూఢవిశ్వాసాల వల్ల గ్రామాలలో అనేకమంది పౌరులు మరణించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ప్రపంచంలో సైన్స్ ద్వారా వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో క్విజ్ , ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులైన జలపతి, సత్యనారాయణ, షరీఫ్, వీరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ వర్కింగ్ మోడల్స్ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ జెడ్పిహెచ్ఎస్ లో జాతీయ సైన్స్ దినోత్సవం



**చొప్పదండి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి ):**

చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో సైన్స్ కు సంబంధించిన ముగ్గుల పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. సైన్స్ పరికరముల ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. సైన్స్ కు సంబంధించిన క్విజ్ పోటీ నిర్వహించారు. అనంతరం సివి రామన్ భారతీయ శాస్త్రవేత్త అని, ఆయన ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. 1930 సంవత్సరంలో సివి రామన్ నోబెల్ బహుమతి పొందారని, 1954 సంవత్సరంలో భారతరత్న బిరుదు పొందారని తెలియజేశారు. సివి రామన్ "రామన్ ఎఫెక్ట్" ఆవిష్కరణ తర్వాత ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 నుండి జాతీయ సైన్స్ డే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్, ఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి, మాధవరపు శారద ,సముద్రాల అంజయ్య ,సంఘం పట్ల సురేందర్ ,బండపల్లి మల్లికార్జున్ ,సుంకె ఉమాదేవి, సీఆర్పీలు సురేందర్, రమేష్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తలగా ఎదగాలి

## సైన్స్ తో ప్రపంచం ముడిపడి ఉంది

### సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్



**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 28:** గురుకుల విద్యార్థులు శాస్త్రవేత్తల ఎదగాలని మంథని సాంఘిక సంక్షేమ బాలురు గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రిన్సిపాల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఆవిష్కరించిన సైన్స్ ప్రయోగాలను పేరెంట్స్ కమిటి చైర్మన్ మరియు సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశంలో గర్వించదగ్గ శాస్త్రవేత్తలలో గొప్ప శాస్త్రవేత్త సి వి రామన్ అని, భౌతిక శాస్త్రంలో రామన్ ఎఫెక్ట్ పైన పరిశోధనలు చేశారని వివరించారు. ఆయన ప్రయోగం విజయవంతమైన రోజున జాతీయ సైన్స్ జరుపుకుంటున్నామని తెలిపారు. ఆయన యొక్క గొప్పతనం గుర్తించి 1930లో నోబెల్ బహుమతి అయనకు వరించిందని, భారతదేశ ప్రభుత్వం 1954లో భారతరత్న పురస్కారం అందజేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, పి డి రమేష్, టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ, మంథని గురుకుల పేరెంట్స్ కమిటి చైర్మన్ ధార మధు, టి జి పి ఏ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మరియు పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలురు గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ సిలుముల సంజీవ్, మంథని పేరెంట్స్ కమిటి ఉపాధ్యక్షులు కన్నూరి సదయ్య, అధికార ప్రతినిధి కోమటికుంట సతీష్, సహాయ కార్యదర్శిలు జంజర్ల శ్రీనివాస్, నల్లి సతీష్, కల్వల రమేష్, కార్యనిర్వహణకార్యదర్శి మద్దెల దివాకర్, పేరెంట్స్ నక్క శంకర్, అసంపల్లి మంజుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన ప్రసన్న హరికృష్ణ



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి)** కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన తరువాత బైంసా నుంచి బ్యాలెట్ బాక్స్ లు, సిబ్బందితో కరీంనగర్ వస్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరి కృష్ణ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఉన్నతమైన చికిత్సను అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. ప్రమాధ బాధితులకు అండగా ఉంటానని ఆయన వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

# ప్రభుత్వ పాఠశాల లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు...

## విద్యార్థుల సృజనాత్మక శక్తి బయటికి తీయడానికే సైన్స్ ఫెయిర్...

### మండల విద్యాధికారి హేమలత...



**జమ్మికుంట, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని బయటికి తీయడానికి సైన్స్ ఫెయిర్ లు ఎంతగానో దోహదపడుతాయని జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత పాల్గొని విద్యార్థులు తయారు చేసిన ఏటీఎల్, సైన్స్ ప్రయోగాలను చూసి విద్యార్థులను అభినందించారు. ఇలాంటి సైన్సు ప్రయోగాల వలన సమాజ పురోగమనానికి సైన్స్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నల్లగొండ సదానందం మాట్లాడుతూ సైన్స్ ప్రయోగాలు విద్యార్థులలో సృజనాత్మక శక్తిని వెలికి తీసే విధంగా ఉంటుందని, సైన్స్ ప్రయోగంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు ఏం. సంతోష్ కుమార్, వి. స్రవంతి, ఎం. స్వామి, పి పద్మ, జి. శైలజ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హోసన్న పల్లె పెద్దంపేట్ పాఠశాలల్లో సైన్స్ మేళ

## అభినందించిన ఎంఈఓ సిరిమల్లె మహేష్ కుమార్




**కాల్వ శ్రీరాంపూర్, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 28** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊసన్న పల్లె పెద్దంపేట్ గ్రామాల్లో గల ప్రాథమిక పాఠశాలలో సైన్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం రోజున నిర్వహించారు పి విద్యార్థులు చేసిన పలు వస్తువులు చూపరులను ఆకట్టుకున్నాయి ఊసన్న పల్లె పాఠశాలలో విజ్ఞానం గణితం శాస్త్రాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు వారిని మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ కుమార్ అభినందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్ ఆర్ శ్రీవాణి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో టైలర్ లకు సన్మానం...

**జమ్మికుంట, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి ):** ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని టైలర్ వృత్తి చేస్తూ జీవిస్తున్న శంకర్, శ్రీనివాసులను ఘనంగా శాలువతో సత్కరించారు. వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అయితు రమేష్, గుడివాడ వెంకట సతీష్ ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారిని సన్మానించి చిరు కానుకతో సత్కరించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టైలర్ ల పరిస్థితి దారుణంగా ఉందని రెడీమేడ్ వస్త్రాలకు ప్రజలు అలవాటు పడడంతో దర్జీలకు పనులు లేక ఆందోళనకరంగా వారి జీవితాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. వీలైనంతవరకు దర్జీలకు ఉపాధి కల్పించే విధంగా వాసవి క్లబ్ సభ్యులు వారికి అండగా నిలబడాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రేణికుంట రాజు జిల్లా బాధ్యులు శ్రీనివాస్ నీలకంఠం సురేందర్ తోపాటు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# శ్రీ కృష్ణవేణి పాఠశాలలో సైన్స్ ఫేర్




**చొప్పదండి, ఫిబ్రవరి 28, (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి పాఠశాలలో నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని సైన్స్ ఫేర్ ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రకరకాల పని నమూనాలను తయారు చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై గొల్లపల్లి అనూష, కరెస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాంబరాజు, ఇన్చార్జి మేడి శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య..



**జమ్మికుంట, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన సాన శ్రీకాంత్ (36) అనే యువకుడు మనస్థాపంతో ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి భార్య సాన స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన సాన శ్రీకాంత్ జమ్మికుంట పట్టణంలో పాత వ్యవసాయ మార్కెట్ ఏరియాలో నివాసం ఉంటూ చిరు వ్యాపారులకు డబ్బులు ఫైనాన్సు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఇటీవల కాలంలో కొంతమంది అతని వద్ద డబ్బులు తీసుకున్నవారు సక్రమంగా ఇవ్వకపోవడం ఈ మధ్య కాలంలోనే ఫైనాన్స్ తీసుకున్న మరొక వ్యక్తి మృతి చెందడం దీనితో ఆర్థికంగా నష్టం చవి చూడాల్సి వస్తుందని ఆందోళన చెంది శుక్రవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**చొప్పదండి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేశారు. ఇందులో విద్యార్థులు గ్లోబల్ వార్మింగ్, వాటర్ కన్జర్వేషన్, భూకంపం ముందుగా గుర్తించే విధానాన్ని ప్రదర్శించారు. ట్రాఫిక్ రూల్స్, రాకెట్ ప్రయోగం తదితర నమూనాలను కూడా ప్రదర్శించారు. అనంతరం వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, క్విజ్ పోటీలు, ఉపకరణాల తయారీ తదితర అంశాలలో ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్. సుధాకర్, సర్వేశ్వర్, మంజూరు అహ్మద్, రాధ, కృష్ణ వేణి, వాసంతి తదితరులు పాల్గొన్నారు..

## మహిళ టైలర్స్ ఆధ్వర్యంలో టైలర్స్ దినోత్సవ వేడుకలు




**జమ్మికుంట, ఫిబ్రవరి28, (ప్రజాజ్యోతి ):**

ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని బాను టైలర్స్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి టైలర్స్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 28న ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా ట్రైలర్స్ డే ను జరుపుకుంటారని, మహిళలమైన మేము టైలరింగ్ చేస్తూ సమాజంలో ఆత్మ గౌరవంతో మా కాళ్లపై మేము నిలబడుతూ కుటుంబ పోషణలో మావంతు చేయుతనందిస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న ఏండ్ల తరబడిగా కుట్టులోనే జీవితాలను గడుపుతూ అద్దె ఇండ్లల్లో కుటుంబాలను నెట్టుకస్తున్నామని, అయిన జీవితానికి భద్రత మాత్రం శూన్యం ఆని, ఆరోగ్య సమస్యలు సైతం వెంటాడుతుండటం, కంటిచూపు దెబ్బతినడంతో భవిష్యత్ అంధకారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. టైలరింగ్ చేసే మహిళలకు వృత్తి పరంగా మరింత అభివృద్ధి చెందేవిదంగా ప్రభుత్వ పరంగా ప్రభుత్వం సబ్సిడీ రుణాలు, ఉచిత కరెంట్ అందించాలని కోరారు. వారి జీవితాలకు టైలరింగే అధారంగా మారింది. ఈ వేడుకల్లో భాను టైలర్ నిర్వాహకులు అభేద భాను, శిరీష, స్టాఫ్ మైమూధ బేగం, హసీనా, వైష్ణవి, ఇందిరా, రూకీయా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికునికి కొండి లక్ష్మణ్ కి ఘన సన్మానం



**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి 28:**

రామగుండం ఆర్ జి 1 ఓసిపి 5 పంపు సెక్షన్లు లో జనరల్ మజ్దూర్ గా సేవలందించి పదవి విరమణ పొందిన కొండి లక్ష్మణ్ దంపతులను ఓసిపి 5 పనిచేస్తున్న బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్టు కార్మికులు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ లక్ష్మణ్ సేవలను కొనియాడారు గత 30 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ కార్మికులందరిని నవ్వుతూ పలకరించేవారని అన్నారు వారి కుటుంబం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గుండెబోయిన రవి. చెల్మెటి శ్రీనివాస్. చింతల శంకర్. ఆకుల తిరుపతి. గండ్ల వెంకన్న. రామటెంకి శంకరయ్య. కోట ఏసురత్నం. జుమ్మిడి అశోక్. చింతల శ్రీనివాస్. చీమల ఆనంద్. మెరుగు శేఖర్. ఎం.విజయ్. చిలుక రవి. మామిడి రాజేందర్. జి.రమేష్. మేకల శ్రీనివాస్. నరేందర్. ఎండి.రహీం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పద్మశాలిల ఆత్మీయ సమ్మేళనం





**పెద్దపల్లి పెద్దపల్లి ( ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి 28:**

జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్ ఆర్ గార్డెన్ లో శుక్రవారం జరిగిన సభకు సంయుక్త అధ్యక్షులుగా బూర్ల లక్ష్మినారాయణ వాసల నీలయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బూర్ల లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కర్ర ఎవరి చేతులో ఉంటే వారిదే పెత్తనం దిశగా ప్రభుత్వాలు నడుస్తున్నాయి అన్నారు. మేమెంతో మాకు అంత నినాదం తో చట్ట సభలో హక్కుల కోసం పోరాడాలని ఆయన సంఘ నాయకులను కోరారు. గడ్డం జగన్నాథం మాట్లాడుతూ పద్మశాలి సంఘాన్ని 1921 లోనే అఖిలభారత పద్మశాలి సంఘం అనే పేరుతో స్థాపించడం జరిగింది అన్నారు. మన సంఘం బలోపేతం కోసం వివిధ రకాల యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని కులా భాంధవులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవల్లన్నారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ క్షేత్రాలలో మన పద్మశాలి సంఘం యొక్క శక్తిని చూపించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. పార్టీలు వేరైనా మనమంతా పద్మశాలీలమనే నినాదంతో ముందుకు వెళ్లాలని రానున్న స్థానిక సంస్థల్లో బీసీ నినాదంతో అత్యధిక స్థానాలు సంపాదించాలని ఆయన అన్నారు. ఈ దిశగా స్థానికంగా కుల సంఘాలలో అక్కడక్కడ చిన్న చిన్న వైష్యమ్యాలు ఉన్నప్పటికీ మనమంతా ఒకటే కులం అనే భావనతో ఉండాలన్నారు. సంఘం ఏదైనా పిలుపునిచ్చిన ఐక్యంగా పనిచేయాలని ఆయన కోరారు మార్చి 9న సంఘం జరుపు మహాసభలు విజయవంతం చేయాలన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి మాట్లాడుతూ మార్చి 9వ తేదీన 17వ పద్మశాలి మహాసభ అలాగే 8వ తెలంగాణ ప్రాంత మహాసభలను హైదరాబాద్ లో జరుపు కార్యక్రమానికి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశం మొత్తం సంఘం తన పనులు నిర్వహిస్తుందని అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి కుల సంఘంగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్ దాసరి ఉష గుండేటి రాజేష్ గ్యాజంగి లక్ష్మణ్ బూర్ల లక్ష్మీనారాయణ డివిఎస్ మూర్తి వేముల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మాస్టిన్,మష్టిలను ఒకే వర్గంలో కలిపేలా సహకరించాలని పద్మశ్రీ మందకృష్ణకు విజ్ఞప్తి..





**★ ఏక సభ్య కమిషనర్ సమీర్ అక్తార్ ను కలిసిన మాస్టిన్, మాష్టిలు..**

**★ తహసీల్దార్ ద్వారానే సర్టిఫికెట్లను అందజేయాలని వినతి...**

**చిగురుమామిడి ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి )**

:మాస్టిన్,మాష్టి కులస్తుల సమస్యగా మారిన రెండు వర్గాలున్న తమ కులాన్ని ఒకే వర్గానికి చెందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని మాస్టీ,మాస్టిన్ కులస్తులు శుక్రవారం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణతోపాటు హైదరాబాదులో ఏకసభ్య కమిషనర్ సమీర్ ఆక్తార్ ని శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల నరసయ్య మాట్లాడుతూ యొక్క వెనకబడ్డ వర్గం ఆర్డీవో ద్వారా కాకుండా కులం సర్టిఫికెట్లను స్థానిక తహసిల్దార్ ద్వారా ఇప్పించే ప్రయత్నం చేస్తానని అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఉప కులాలైన మాస్టిన్,మస్టి కులానికి అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని మందకృష్ణ మాదిగ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.రెండుగా ఉన్న తమ కులాన్ని ఒకే వర్గములో ఉండేలా చూస్తా అని తెలిపినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాస్టిన్,మాష్టి రాష్ట్ర అధ్యక్షులు నాగిల్ల నరసయ్య,గౌరవ అధ్యక్షులు నాగిల్ల కృష్ణయ్య,రాష్ట్ర కన్వీనర్ బుద్దుల రమేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు దర్శనం శంకర్,జనగామ జిల్లా అధికార ప్రతినిధి నాగేల్ల నాగరాజు,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దర్శనాల సారయ్య, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బుద్దుల సాయిలు,కార్యదర్శి బుద్దుల శంకర్,యాదాద్రి జిల్లా దర్శనం స్వామి,జనగాం జిల్లా అధ్యక్షులు బత్తిని భాస్కర్,రాష్ట్ర నాయకులు బత్తిని నరసయ్య, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పొన్నాల వెంకన్న, సూర్యాపేట జిల్లా కన్వీనర్ బత్తిని సతీష్ కుమార్,తదితర జిల్లాల నాయకులు పాలొగొన్నారు.